భూములు కోల్పోతున్న వారిని ఆదుకోవాలి

కోరుట్ల, జనవరి 17: కోరుట్ల-ఏఖీన్ పూర్‌పరిధిలో నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న వారిని ఆదుకోవాలని భూ యజమానులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు వినతిపత్రం అందజేశారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన భూ యజమానులు న్యాయం చేయాలని వేడుకున్నారు. మున్సిపల్‌లోని 5, 6వ వార్డుల నుంచి నేషనల్ హైవే బైపాస్‌రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం హ ద్దులు ఏర్పాటు చేస్తుందని, బైపాస్‌రోడ్డులో విలువైన భూములు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లక్రితం మున్సిపల్‌లో విలీనమైన ఏఖీన్‌పూర్‌పరిధిలో ఉన్న భూము లకు రిజిస్ట్రేషన్ విలువతో పరిహారం చెల్లించేలా కృషిచేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

కోరుట్ల : కోరుట్ల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు వినతి పత్రం అందిస్తున్న భూ యజమానులు

ఎంపీకి వినతి పత్రం అందజేసిన భూ యజమానులు

నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణంతో భూములు కోల్పోతున్న యజమానులు బుధవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి రైతులు, భూయజమానులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ హమీ ఇచ్చారు. ఇక్కడ భూ యజమానులు గుండోజి శ్రీనివాస్, రాము, బద్ది మురళి, అరుణ్ తదితరులున్నారు.

డైరీ ఆవిష్కరణ

కోరుట్ల, జనవరి 17: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ తెలంగాణ (జీఐవో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 సంవత్సర క్యాలెండర్, డైరీని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు ఇలియాస్ ఖాన్, నయిమోద్దీన్, ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మల్లాపూర్, జనవరి 17: రాఘవపేట గ్రామంలో భైరి యమున, వేంపల్లి గ్రామంలో ఏనుగు సంజీవ్‌రెడ్డి, వెంకట్రావుపేట గ్రామంలో పుప్పాల గంగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వీరి కుటుంబ సభ్యులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు సరోజన, లావణ్య, మమత పాల్గొన్నారు.

చల్‌గల్ మార్కెట్‌ను అభివృద్ధి చేయండి

- రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జగిత్యాల టౌన్, జనవరి 17: చల్‌గల్ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలని, ఏడాది పొడవునా పండ్ల మార్కెట్ కొనసాగించేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మ్యాంగో ట్రేడర్లు రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయిని బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, మార్కెట్ అభివృద్ధికి మంజూరైన రూ.కోటీ 70లక్షల నిధులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. దానిలో నుంచి రూ.కోటి నిధులను ముథోల్ మార్కెట్ నుంచి లోన్‌గా తీసుకోగా వాటిని మార్కెట్ అభివృద్ధికి కేటాయించాలన్నారు. మ్యాంగో ట్రేడర్లు సంవత్సరం పొడవునా వివిధ పండ్ల మా ర్కెట్లు నిర్వహించే విధంగా ప్రభుత్వం కేటాయించిన 10ఎకరాల్లో తాత్కాలిక షెడ్లు అద్దెప్రాతిపదికన ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్, మ్యాంగో అసోసియేషన్ అధ్యక్షుడు మొయీన్, మాజీ అధ్యక్షుడు మంజూర్,రషీద్ పాల్గొన్నారు.

రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ట్రేడర్లు

నీడ్ ప్రాసెస్ యూనిట్ పనులను పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్ర నీడ్స్ కార్పొరేషన్ ఎండీ కేశవులును హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్‌లో నీడ్ ప్రాసెస్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కరీంనగర్ నీడ్ ప్రాసెస్ సెంటర్‌ను మెడికల్ కాలేజీకి కేటాయించడంతో అక్కడి యంత్ర సామగ్రిని లక్ష్మీపూర్‌కు తరలిస్తామని గతంలో చెప్పామన్నారు. మిగతా పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయడం వల్ల లక్ష్మీపూర్ విత్తనశుద్ధి కార్మాగారంగా మారే అవకాశం ఉందన్నారు. పనులు వేగంగా జరిగేలా చూడాలని నీడ్స్ కార్పొరేషన్ ఎండీని కోరారు. ఎమ్మెల్యే వెంట ఇన్‌చార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు సమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యమందించాలి

జగిత్యాల, జనవరి 17: జిల్లా కేంద్రానికి చెందిన దుమాల విష్ణు కుమారుడు నీలోఫర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా, వైద్యులు నాణ్యమైన చికిత్సకు నిమ్స్ హాస్పిటల్‌కి షిఫ్ట్ చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు దుమాల రాజ్‌కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకు రాగా నిమ్స్ హాస్పిటల్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అమరేశ్‌ని సంప్రదించారు. విష్ణు కుమారుడికి తగిన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా నిమ్స్ వైద్యులు సానుకూలంగా స్పందించి తగిన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించి మెరుగైన వైద్యం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్‌కు దుమాల రాజ్‌కుమార్, దుమాల విష్ణు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, జనవరి, 17: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి గ్రామ పడమటివాడ రెడ్డి సంఘం నాయకుడు బుధవారం రూ.21,116 విరాళాన్ని ఆలయ అర్చకుడు నాగరాజు రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పడమటివాడ రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక

ఇందుమూలముగా శ్రీ ఇనుగర్తి లక్ష్మీ సూచనల మేరకు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్, పొరండ్ల గ్రామము సర్వేనం.444/ఆ లో గల క్రింది షెడ్యూలు దాఖలా భూమి, నా యొక్క క్రయింటు శ్రీ ఇనుగర్తి లక్ష్మి మరియు శ్రీ ఇనుగర్తి లింగస్వామి గారికి మధ్య తెలంగాణ హైకోర్టులో దావా SA 382/2022 భూ వివాదం గురించి విచారణ జరుగుచున్నది. అంతే కాకుండ క్రింద షెడ్యూలో తెలుపబడిన భూమిపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు (రిట్ పిటిషన్ నం.22498/2023) వచ్చియున్నవి. ఇట్టి భూమిని ఎవరు కొనటం గాని, ఆక్రమించుకోవటం గాని నిషిద్ధం. హైకోర్టు యొక్క ఉత్తర్వులు ఎవరైన అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు

జగిత్యాల జిల్లా, మండలం జగిత్యాల రెవెన్యూ పరిధిలోని పొరండ్ల గ్రామం, సర్వేనం. 444/ఆ, 271/2 గుంటలు.

హద్దులు: తూర్పు: వేములవాడ గంగారం & గాలిపెల్లి వడ్ల భీమయ్య యొక్క వ్యవసాయ భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇనుగర్తి లింగస్వామి వ్యవసాయ భూమి, దక్షిణం: ముద్దం శిముద్దయ్య యొక్క వ్యవసాయ భూమి.

ఇట్లు: Sd/- రవీందర్‌బాబు
న్యాయవాది, హైకోర్టు తెలంగాణ.సెల్:9848398111

రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను రాజకీయం చేయకండి

- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్
- డబ్బు తిమ్మాయపల్లిలో విగ్రహాల ఆవిష్కరణ

కొడిమ్యాల, జనవరి 17: అయోధ్యలోని రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను వివిధ పార్టీల నాయకులు రాజకీయ కోణంతో చూడవద్దని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం డబ్బు తిమ్మాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, బతుకమ్మ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, అయోధ్య రామమందిర నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములయ్యారని, శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఓ ముస్లిం కుటుంబానికి చెందిన వ్యక్తి అక్షింతల పంపిణీలో పాల్గొని తన భక్తిని చాటుకున్నారన్నారు. అంతకు ముందు సర్పంచ్ డబ్బురాధ-గౌతంరెడ్డి సంజయ్‌కు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

డబ్బు తిమ్మాయపల్లిలో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బండి సంజయ్

రాముడి పాదుకలు మోసిన ఎంపీ

మల్యాల, జనవరి 17: చిలుకూరిలోని వేంకటేశ్వర ఆలయ పూజారి సురేశ్ ఆత్మారాం నేతృత్వంలో అయోధ్య నుంచి శ్రీరాముడి పాదుకలతో కొండగట్టుకు చేపట్టిన యాత్ర ముగింపులో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కొండగట్టు దిగువన పాదుకలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బండి సంజయ్ తలపాగాపై పాదుకలను మోస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు నేరెళ్ల శ్రావణ్‌రెడ్డి, గాజుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో భయం.. భయం

- మెట్‌పల్లి మండలంలో ఆరు ఆలయాల్లో ఒకేరోజు చోరీ
- హుండీలు పగులగొట్టి తులం బంగారు.. 50 తులాల వెండి ఆభరణాల అపహరణ

మెట్‌పల్లి రూరల్, జనవరి 17: మెట్‌పల్లి మండలంలో వరుస చోరీలతో దొంగలు రెచ్చిపోతున్నారు. ఒకేరోజు మూడు గ్రామాల్లోని ఆరు ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం జగ్గసాగర్‌లోని రామాలయం, గంగమ్మ దేవాలయం, రామలచ్చక్కపేటలోని మల్లన్న స్వామి, జగ్గసాగర్ - రామలచ్చక్కపేట మధ్య గల పెద్దమ్మ ఆలయం, ఆత్మనగర్‌లోని హనుమాన్, మల్లన్న స్వామి ఆలయాల ప్రధాన ద్వారా తాళాలతో పాటు హుండీల తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గమనించిన అర్చకులు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సహకారంతో మెట్‌పల్లి పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు ఆయా ఆలయాలకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. కాగా జగ్గసాగర్-రామలచ్చక్కపేట మధ్యన గల పెద్దమ్మ ఆలయంలో సుమారు తులం విలువైన బంగారు పుస్తెలు, ముక్కు పుడక, బొట్టుబిళ్లతో పాటు వెండి మట్టెలు, ఆత్మనగర్ మల్లన్న ఆలయంలో 50 తులాల విలువగల ఐదు వెండి హారాలను దుండగులు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అలాగే ఆయా ఆలయాల్లోని హుండీల్లోని నగదు అపహరించారు. తరచూ ఆలయాల్లో చోరీలు జరగడంతో పాటు రైతులకు చెందిన వ్యవసాయ మోటర్ల రాగి తీగలను దొంగలు అపహరిస్తున్నారు. అయితే పోలీసులు వాహన తనిఖీలపై చూపుతున్న శ్రద్ధ రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహణపై చూపడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్ హనుమాన్ ఆలయంలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీమ్ సభ్యులు

జిల్లా కేంద్రంలో రేపు జాబ్ మేళా

జగిత్యాల రూరల్, జనవరి 17: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనకు శుక్రవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తెమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని వరుణ్ మోటర్స్, జగిత్యాలలోని శ్రీరామ్ చిట్స్‌లో ఖాళీల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాళీల వివరాలు టెక్నీషియన్, అడ్వైజర్స్, డ్రైవర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (ఫీమేల్), టెక్నికల్ అడ్వైజర్స్, సేల్స్ మేనేజర్ వంటి పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారు జగిత్యాల, కరీంగనర్ జిల్లాల్లో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు.

వేద పరిపాలన సభకు ఏర్పాట్లు

ధర్మపురి, జనవరి 17: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి ఆలయంలో ఈనెల 18 నుంచి 24వరకు శ్రీ ప్రేమికవరద వేదపరిపాలన సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పం మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదేశాలతో లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థానంలో నిర్వహించే వేదపరిపాలన సభ కార్యక్రమంలో భాగంగా 21 మంది వేదపండితులతో సంపూర్ణ కృష్ణయజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేదహవనం, సంపూర్ణ సామవేద పారాయణంనిర్వహించనున్నట్లు, 24న మహాపూర్ణాహుతి నిర్వహించనున్నట్లు వివరించారు.

బీసీ సంక్షేమ సంఘ సమావేశం

జగిత్యాల, జనవరి 17: జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. బీసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నియోజకవర్గం అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు అవగాహన

రాయికల్, జనవరి 17: ఇటిక్యాల గ్రామ వసుంధర మహిళా మండలి సభ్యులకు బుధవారం మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ఫైనాన్షియల్ లిటరసీ హేమశ్రీ, సఖీ లీగల్ అడ్వైజర్ లావణ్య, సఖీ సోషల్ వర్కర్ శారద, ఎస్‌హెచ్‌సీ అధ్యక్షురాలు రాధ, లావణ్య, మహిళలు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌లో తనిఖీలు

మెట్‌పల్లి, జనవరి 17: పట్టణంలోని ఓ పెట్రోల్ బంకు సమీపంలోని రెస్టారెంట్‌లో బుధవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వంటశాలతో పాటు నిల్వ చేసిన ఆహార పదార్థాలు, ఇతరాత్ర ముడి సరుకులను పరిశీలించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను వాడుతున్నట్లు నిర్ధారించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

రేషన్ దుకాణాల్లో..

ఇబ్రహీంపట్నం, జనవరి 17: కోమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి, ఫకీర్ కొండాపూర్ గ్రామాల్లోని రేషన్ దుకాణాలను బుధవారం రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల్లో బియ్యం అలాట్‌మెంట్, స్టాక్ వివరాలు తదితర వాటిని పరిశీలించారు. రేషన్ షాపులు ఇన్‌చార్జీగా ఉన్నవారే పంపిణీ చేస్తున్నారా..? బినామీలు చేస్తున్నారా..? అని పరిశీలించారు. మండలంలో 25 రేషన్ షాపులకు గానూ 20 షాపులు తనిఖీ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆర్ఐలు రమేశ్, గంగాధర్, రేషన్‌డీలర్లు ఉన్నారు.

దావోస్‌లో జిల్లా వాసులు

జగిత్యాల, జనవరి 17: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ (ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సమావేశం)లో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఈనెల 15న జ్యూరిక్ విమానాశ్రయానికి చేరిన సందర్భంగా స్విట్జర్లాండ్‌లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మొదటి అధికారిక విదేశీ పర్యటన స్వాగత కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన ఇద్దరు ప్రముఖులు మహ్మద్ ఇమ్రాన్, మంద భీంరెడ్డి కీలకపాత్ర పోషించారు. జగిత్యాల పట్టణం ఖిలాగడ్డకు చెందిన మహ్మద్ ఇమ్రా న్, జగిత్యాలకు సమీపంలోని నాగునూరు-లచ్చక్కపేటకు చెందిన మంద భీంరెడ్డి ముఖ్యమంత్రి ప్రయాణించిన విమానంలోనే ఢిల్లీ నుంచి జ్యూరిక్‌కు వెళ్లి అక్కడి ప్రవాసీయులతో కలిసి సమన్వయం చేయడంతో స్వాగత కార్యక్రమం విజయవంతమైంది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగనన్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి భీంరెడ్డి అక్కడికి వెళ్లారు. ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డాక్టర్ బీఎం వినోద్ కుమార్ ప్రోత్సాహం మేరకు తాను రేవంత్ రెడ్డి స్వాగత కార్యక్రమాన్ని సమన్వయం చేసినట్లు మంద భీంరెడ్డి తెలిపారు.

రేవంత్‌తో ఇమ్రాన్

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, జనవరి 17: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలకు ఎమ్మెల్సీని జిల్లా శాఖ పక్షాన ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జగిత్యాల జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షుడు బోగ రమేశ్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండో విద్యా వైజ్ఞానిక మహాసభలను ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మం పట్టణంలోని నయాబజార్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. మహాసభల్లో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సూద రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు గొడుగు రఘుపతి యాదవ్, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ సభ్యురాళ్లకు జ్యూట్ బ్యాగుల పంపిణీ

కోరుట్ల, జనవరి 17: పట్టణంలోని 33వ వార్డులోని పద్మావతి మహిళా సమాఖ్య సభ్యురాళ్లకు బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్ సంచులకు బదులుగా జ్యూట్, పేపర్, బట్ట సంచులను వాడాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రుద్ర సుజాత, ఇన్‌చార్జి టీఎంసీ సంధ్య, సీవో శివ, ఆర్పీ రజిని, మహిళా సంఘాల సభ్యురాళ్లు పాల్గొన్నారు.

అయోధ్యకు చేతులతో ఒలిచిన అక్షింతలు

కోరుట్ల రూరల్, జనవరి 17: అయోధ్యలో ఈ నెల 22ను సీతారాముల ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని చిన్నమెట్‌పల్లి, కథలాపూర్ మండలంలోని దుంపేట, పోతారం గ్రామాల్లో శ్రీరాముడి భక్తులు చేతులతో ఒలిచిన అక్షింతలను విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులతో అయోధ్యకు పంపినట్లు బుధవారం వారు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు, విశ్వహిందూ ధర్మపరిరక్షణ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణంలో శ్రీరామ దీక్షలు

జగిత్యాల టౌన్, జనవరి 17: అయోధ్య రామ మందిరంలోని బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని జగిత్యాలలోని పురాతన హరిహర దేవాలయంలో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో రామ దీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరా మ సేవా సమితి అధ్యక్షుడు రామకృష్ణ మా ట్లాడుతూ, అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో దీక్షాపరులు మామిడాల రాము లు, గాజోజు సంతోష్, మామిడాల రాజగోపాల్, ముష్కురి ప్రశాంత్, ఎదురుగట్ల పరంధాము, బిట్టు పాల్గొన్నారు.

మనోహర్‌రెడ్డి పరామర్శ

మేడిపల్లి/కథలాపూర్ జనవరి 17: కాచారం గ్రామానికి చెందిన కొప్పెర మోహన్‌రెడ్డి, సిరికొండ గ్రామానికి చెందిన ముదాం (మారిశెట్టి) రాజనర్సు వివిధ కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయనవెంట సర్పంచ్ చిట్యాల సురేశ్, యన వెంట ఎంపీపీ జవ్వాజి రేవతి, గణేశ్, సర్పంచ్ వీణ, స్వామి, ఎంపీటీసీలు దొప్పల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురికి చేరిన అయోధ్య రాములోరి పాదుకలు

ధర్మపురి, జనవరి 17: అయోధ్య రాములవారి పాదుకలు బుధవారం ధర్మపురి క్షేత్రానికి చేరాయి. చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రాంగణంలో గల శివాలయ ప్రధానార్చకుడు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి కొండగట్టు వరకు రాముల వారి పాదుకలతో పాదయాత్ర చేపట్టగా 20 మందితో కూడిన పాదయాత్ర బుధవారం ధర్మపురికి చేరింది. నంది విగ్రహం వద్ద లక్ష్మీ నర్సింహస్వామివారి దేవస్థానం ఈవో శ్రీనివాస్, సిబ్బంది మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. దేవాలయం వరకు పాదుకల శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పండితులు మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సురేశ్‌ఆత్మారాం మహారాజ్ మాట్లాడుతూ.. ఈనెల 22న కొండగట్టు ఆంజనేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అయోధ్య పాదుకల ప్రతిష్ఠ చేయనున్నామని చెప్పారు.

చెక్‌డ్యాంకు మరమ్మతు చేపట్టాలి

మెట్‌పల్లి రూరల్, జనవరి 17: ఆత్మకూర్‌లోని పెద్దచెరువు మత్తడి, పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం లీకేజీ మరమ్మతులు చేపట్టాలని ఇరిగేషన్ ఈఈకి గ్రామస్తులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ కాంగ్రె స్ నాయకులు, ఆత్మకూర్ గ్రామస్తులున్నారు.

ఎల్లమ్మ గుడికి విరాళం

కథలాపూర్, జనవరి 17 : మండలంలో ఎల్లమ్మ గుడికి బాల సంఘం సభ్యులు బుధవారం రూ. లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, సభ్యులు నల్ల గంగారెడ్డి, రెక్కల తిరుపతిరెడ్డి, చాకలి దేవయ్య, వంగరి సత్యనారాయణ, రిక్కల అంజిరెడ్డి, కల్లెడ శంకర్ పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే మొగిపురుగు నివారణ

మెట్‌పల్లి రూరల్, జనవరి 17: ప్రస్తుతం వరి పంటను ఆశిస్తున్న మొగి పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని మెట్‌పల్లి ఏవో షాహిద్ అలీ తెలిపారు. బుధవారం కోనరావుపేట, కొండ్రికర్ల గ్రామాల్లో వరి పొలాలను ఏవో పరిశీలించారు. వరిలో మొగి పురుగు ఉధృతి అధికంగా ఉందని గుర్తించారు. నివారణకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ఏఈవో భూమేశ్వర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు అనిరెడ్డి మారుతి, రైతులు జవుడి రమేశ్, గంగారెడ్డి ఉన్నారు.

19న ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, జనవరి 17: ఎర్దండిలో ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి